
కవిత
2010
kavita

# కవిత - 2010

సంపాదకులు

**డా॥ పాపినేని శివశంకర్**

**దర్భశయనం శ్రీనివాసాచార్య**

సాహితీమిత్రులు
విజయవాడ.

# KAVITHA - 2010

A Collection of Poems of the Year 2010

*Released By* : **Jayadheer Tirumala Rao**

1 May 2011 at Vijayawada

*First Edition*
May 2011

*Cover Photos :*
T. SRINIVASA REDDY

*Cover Design*
A. GIRIDHAR

*Published by*
**SAHITI MITRULU** - VIJAYAWADA
28-10-26/1, opp. Maszid, Arundalpet,
Karlmarx Road, VIJAYAWADA - 520 002
Ph. : 0866 2433359, Cell : 9490634849

*For Copies*
**Navodaya Publishers**
Karl Marx Road, Vijayawada - 2
Ph. 0866 2573500

**Navodaya Book House**
Kachiguda, Hyderabad

**Prajasakti Book House,**
Chikkadapally, Hyd, and its branches in A.P.

*e book : www.kinige.com*

*Printed at*
**Sri Sri Printers**
VIJAYAWADA - 520 002
Cell : 9490 634849

₹ : **100**
**$** : **9**

## ఇదీ వరుస....


| | | |
|---|---|---|
| పుష్కర కవితా స్నానం | 5 | విశ్వేశ్వరరావు |
| కవిత్వమూ అకవిత్వమూ | 7 | పాపినేని శివశంకర్ |
| సూర్యకాంతం | 9 | తనికెళ్ళభరణి |
| నిశ్శేషం | 11 | పెన్నా శివరామకృష్ణ |
| అతడు | 13 | వరవరరావు |
| కట్టకుండానే బ్రద్దలుకొట్టడం | 16 | ఆంజనేయకుమార్ కె. |
| ఒక వర్షం-మరబొమ్మలు-కొన్ని గులాబీలు | 18 | చిత్తలూరి సత్యనారాయణ |
| మంట | 20 | సిరికిస్వామినాయుడు |
| తొవ్వ | 22 | అన్నవరం దేవేందర్ |
| దగ్ధగీతం | 24 | కోయి కోటేశ్వరరావు |
| మిత్తికి లొంగని విత్తనం | 26 | పాటిబండ్ల రజని |
| కోల్పోతూనే | 28 | ముకుంద రామారావు |
| ప్రశ్న | 29 | కృషుణడు |
| భేతాళప్రశ్న | 30 | సత్యోదయ |
| ఈ పేజి మారదు | 31 | బీరం సుందరరావు |
| పద్యాలు | 32 | కె.శివారెడ్డి |
| ఆమెలో ఒక పూలతోట వుండేది | 33 | వంశీకృష్ణ |
| ఆమె నేను ఖడ్గమృగం | 35 | ఎమ్మీ రామిరెడ్డి |
| కొంతకాలం తర్వాత కొన్ని కొత్త ప్రశ్నలు | 38 | కోడూరి విజయకుమార్ |
| దేహవాహ్యాళి | 40 | శిఖామణి |
| షాయరీ | 42 | స్కైబాబ |
| కవిత్వ ఖడ్గం | 44 | జూలూరు గౌరీశంకర్ |
| నా ముఖం నాకు కావాలి | 47 | బండి సత్యనారాయణ |
| చాలు ! | 49 | శ్రీకాంత్ |
| యోధుడు మరణించరాదు | 50 | సంగెవేని రవీంద్ర |
| ఆఫీసు పద్యం | 52 | ఆకెళ్ళ రవిప్రకాష్ |
| ఒకరోజు - కొన్ని దృశ్యాలు | 54 | సామాన్య |
| అసలు సంగతి | 56 | శివలెంక రాజేశ్వరీదేవి |
| పాటల బోదివృక్షం | 58 | ఊద్గుల వేణు |
| టాకూర్ బాడీ | 61 | ఎన్.గోపి |
| ఎండచెట్టు | 63 | రమణజీవి |
| సీతమ్మ బావి! | 65 | అఫ్సర్ |
| అమెరికా అమెరికా | 67 | మానేపల్లి |
| స్వప్నం నా విశ్వాసం | 69 | అల |

| | | |
|---|---|---|
| చలిరోజు | 70 | భగ్వాన్ |
| కు్ౖరతనం | 72 | ఎస్. హనుమంతరావు |
| బెడ్ టైం స్టోరీ | 73 | వైదేహి శశిధర్ |
| రాగం పరాగమైనవేళ | 74 | కొండ్రెడ్డి వెంకటేశ్వరరెడ్డి |
| రాత్రి | 76 | కొప్పర్తి |
| వర్షపు వెన్నెల | 79 | ఒబ్బిని |
| లెజెండ్ | 81 | వృక్ష |
| సున్నితంగా | 87 | దాసరాజు రామారావు |
| ఒంటరి సమూహం | 89 | బండ్ల మాధవరావు |
| ఫూల్ ఝుడీ | 91 | అమీనా |
| రాయి రాయి రాసుకుంటున్నాయి | 92 | హెచ్చార్కె |
| పక్షిచూపు | 94 | అరసవిల్లి కృష్ణ |
| పేదోళ్ళ కవి | 95 | ఆశారాజు |
| రథానికెదురెళ్దాం | 97 | లాంగూల్య |
| ఏదో జరుగుతున్నట్లుంటుంది | 101 | అద్దేపల్లి |
| నువ్వుండాల్సినవాడివి | 103 | దర్భశయనం శ్రీనివాసాచార్య |
| కుంకుమపూల రాణి | 106 | పాపినేని శివశంకర్ |
| ఎడబాటు | 108 | జూకంటి జగన్నాథం |
| వంకరకాలం | 109 | నందిని సిధారెడ్డి |
| ప్రాకృతిక సంగీతం | 111 | భగవంతం |
| చూపులనేకం, దృశ్యం ఒక్కటే | 113 | రామాచంద్రమౌళి |
| బడిపాపాయి | 115 | కె. గీత |
| ప్రతీకలు | 117 | సి. నారాయణరెడ్డి |
| పురానవగాథ | 118 | దెంచనాల శ్రీనివాస్ |
| యజ్ఞం | 119 | విన్నకోట రవిశంకర్ |
| కలయిక | 120 | పలమనేరు బాలాజీ |
| వరాన్వేషణ ! | 121 | ఎండ్లూరి సుధాకర్ |
| మగ్గం ఆడుతుంటే | 123 | బుద్ధి యజ్ఞమూర్తి |
| ఖడ్గ విరామం | 125 | కందుకూరి శ్రీరాములు |
| ఉత్తరం బావి | 126 | ఈతకోట సుబ్బారావు |
| ఏకవాక్యం | 129 | మంత్రికృష్ణ మోహన్ |
| సహజాతం | 132 | ఎన్. అరుణ |
| శృతితప్పిన వానపాట | 135 | చింతా అప్పలనాయుడు |
| నువ్వాక లోయ - నీలమేఘమాయ | 137 | పి. శ్రీనివాసగౌడ్ |
| బెత్లెహాం | 139 | ఎస్. ఆర్. భల్లం |
| సింగిల్ ఉమెన్ సిండ్రోమ్ | 142 | జి. లక్ష్మి |

# పుష్కర కవితా స్నానం

కవులందరితో కరచాలనం. 'కవిత్వంతో ఒక సాయం కాలం' మొదలు పెట్టి అప్పుడే పన్నెండేళ్ళు గడిచిపోయాయ్. మే 1న ప్రపంచ కార్మికుల దినోత్సవాన నెత్తుటి చెమటల సాక్షిగా 1999లో సాహితీమిత్రులు పేరిట మొదలుపెట్టిన ఈ మేడే పండుగకు ఇన్నేళ్ళుగా... ఇన్నాళ్ళుగా ఆంధ్రదేశం నలుమూలల నుండీ ఎందరో కవులు ఆహ్వానించిందే తడవుగా హాజరయ్యారు.

ఠాగూర్ గ్రంథాలయం లోనో, గ్రంథాలయ ఆవరణలోని

బందరుకాలువ గట్టునో...

ప్రతి ఏటా 'కవిత్వంతో ఒక సాయంకాలం'. కవులందరూ మే 1 కోసం ఎదురు చూడ్డమూ తెలుసు. అలవాటుగా బెజవాడ రైలెక్కి మోడ్రన్ కేఫ్‌లో దిగిపోవటమూ తెలుసు.

కవిత్వంపట్ల ప్రేమ ఆ కవులను విజయవాడవైపు నడిపింది.

అప్పట్లో విజయవాడ ఆంధ్రలో భాగం కాదు కవిత్వంలో భాగంగా ఉండేది. పైపెచ్చు సాహిత్య సాంస్కృతిక రాజధానిగానే భావించేవారు.

విశాలాంధ్రలో ప్రజారాజ్యం అని స్వప్నించి భాషాప్రయుక్త రాష్ట్రాల కోసం పోరాడిన కామ్రేడ్ పుచ్చలపల్లి పుట్టినరోజూ మేడేనే.

దానినే కవిత్వ డే గా మార్చాం

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికీ, ఆంధ్ర మహాసభకి వెన్నుదన్నుగా నిలిచిన 'కమ్యూన్' విజయవాడ. ఉద్యమాల ఒయాసిస్సును, పోరాటాలకు ఆయుధాలనందించిన ఇంద్రకీలాద్రిని కవన వేదికగా మార్చాం

మే 1ని కవుల పండుగగా జరుపుకుంటున్నాం.

ప్రతి ఏటా ఈ పండుగరోజున క్రిందటి సంవత్సరం కవుల గానాన్ని 'కవిత్వంతో ఒక సాయంకాలం'గా రెండు సంచికలను, ఆ తరువాత ఏటేటా 'కవిత'గా భద్రపరుస్తూ వస్తున్నాం.

ఇదొక సత్క్రతువని నమ్మాం. విశ్వసించాం. ఈ పని మాకు సంతృప్తినిస్తున్నది. అదే మమ్ముల్ని ఈ నాటికీ నడుపుతూ ఉన్నది

**కవిత్వం కలుపుతుంది. రాజకీయం విడదీస్తుంది** అని

ఈ పుష్కర సంచిక సాక్షిగా అంటున్నాం.

**రాజకీయాలు తిరిగే ప్రతిమలుపూ సాంస్కృతిక రంగాన తిరగనక్కరలేదనే** కొడవటిగంటి కుటుంబరావుగారి మాటను ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నాం.

మొన్న మార్చి నెలలో జరిగిన ట్యాంక్‌బండ్ మీది విగ్రహ ధ్వంసరచనను చూసి సిద్ధార్థ అనే టీనేజ్ కుర్రాడు ఇలా వాపోయాడు.

“నేను పెరిగి పెద్దవాడనవుతా. కాని నా బాల్యం, నా జీవితంలో అత్యద్భుతమైనదిగా భావిస్తా, నా వయసు కుర్రాళ్ళు ఆడిన ఓ పోకిరి ఆట నాకు ఎప్పటికీ ఓ జ్ఞాపకంగా మిగిలిపోతుంది. ‘స్టాట్యూ’ అని అరవగానే ఆటాడే పిల్లలందరూ విగ్రహాల్లా బిగుసుకుపోయే ఆట అది. విగ్రహ విధ్వంసానికి పాల్పడిన ముసుగు కుర్రాళ్ళతో కూడా నేనీ ఆట ఆడగలిగి ఉండి (వారిని నివారించి) ఉంటే ఎంత బావుండేది. విగ్రహాలు లేని ట్యాంక్‌బండ్ మీద విహారంలోని ఆహ్లాదం మరలా తిరిగి వస్తుందా?” అని అమాయకంగా అడుగుతున్నాడు.

కవులు  సాంగ్స్ ఆఫ్ ఇన్నోసెన్సు పేరిట గీతాలు రాయాలి. విగ్రహ విధ్వంస వ్యూహాలు రచించకూడదు అని అమాయకంగానే భావిస్తున్నాం. ఆ తెలుగు వెలుగుల యశోకీర్తికి కూల్చివేత ఏ భంగాన్ని కలిగించదు కానీ, మనల్ని మనమే అగౌరవపరచుకొనటం. అవమానించుకోవటం అవుతుంది. పదిమంది కోస్తాంధ్ర పెట్టుబడిదారులపై ఆగ్రహమో, కోపమో సాంస్కృతిక విద్వేషంగా, వైషమ్యంగా పరిణమించనక్కర్లేదని  భావిస్తాం.

షేక్స్పియర్ నాటకాలను తెలుగులో ఆడి ఇంగ్లీషు వాళ్ళ ప్రశంసలు పొందిన బళ్ళారి రాఘవ ఏ విధంగా ఒక ప్రాంతాన్ని అణచివేస్తాడు. వీరగంధము తెచ్చినారము వీరుడెవ్వడొ తెల్పుడీ? అన్న త్రిపురనేని ఏ సంస్కృతిని హీనంగ చూచినట్టు? కూల్చేసిన ఆ మహనీయుల్లో ఎవరూ తెలంగాణ ప్రాంతాన్ని గానీ మరి ఏ యితర ప్రాంతాన్ని గానీ ఎక్కడ అవమానపరిచారు? ఈ displaced Anger  ఏ ప్రజాస్వామిక ఉద్యమానికైనా మేలు కంటే  కీడే ఎక్కువ చేస్తుంది. కవులు సాంస్కృతిక రాయబారులు. వాళ్ళు అనివార్యంగా రాజకీయ కార్యకర్తలు కానక్కర్లేదు.  కవులకు రాజకీయాలు వద్దనికాదు.

కవులు మానవీయులు. మహనీయులు. ఆ మానవీయతను, మహనీయతను ప్రతి మనిషి గుండెల్లో వెలిగించే ఒక దివ్యమైన దివ్వె కవిత్వం.

అది సదా ఏ చీకటి నీడలు లేకుండా వెలగాలని, వెలుగొందాలని....

సాహితీమిత్రులు పక్షాన
విజయవాడ.

# కవిత్వమూ అకవిత్వమూ

జనసాంద్రత పెరుగుతున్నట్టుగానే తెలుగుదేశంలో కవిసాంద్రత కూడా పెరుగుతున్నది. కవుల సంఖ్య పెరగటం మంచి శకునమే.

దేవునాన మున్ను దేశాన కొకరుండ
నిప్పుడూర నూర నింట నింట
నేవు రార్వుడేడ్వు రెనమండ్రు తొమ్మండ్రు
పదుగురైరి కవులు పద్మనాభ !

అని వెనకటి కొక కవి వాపోయాడు. 'తెలుగుదేశంలో ప్రతి మొదటివాడూ ఒక రాజకీయ నాయకుడు; ప్రతి రెండోవాడూ ఒక కవి' అని ఆ మధ్యనొక రచయిత చమత్కరించాడు. ఇప్పుడిప్పుడు పత్రికల సంఖ్య కూడా పెరగటంతో కవిత్వ ప్రచురణకు అవకాశాలు మెండయ్యాయి.

ఎలమీద కొచ్చిన సామాజిక వర్గాలు తమ తమ ప్రత్యేక అస్తిత్వాలను ప్రకటించటానికి ముందుకు రావటం వల్ల కవిత్వ ఆవరణం విస్తరించింది. కవిత్వం బహుముఖీనం, బహుజనీనం అయ్యింది. కవిత్వ పదార్థ పరిమాణం ఇబ్బడి ముబ్బడి అయ్యింది.

జన సాంద్రత వలన తప్ప కవిసాంద్రత వలన స్థూలంగా పుష్టి తప్ప నష్టి ఏ మాత్రం లేదు. ఆ మాటకొస్తే కవిత్వం ఏ ప్రత్యేక వ్యక్తుల, వర్గాల సొంత సొత్తు కాదు.

ఇక్కడే చిన్న తిరకాసు. 'అయ్యా! ఇవాళ కవిత్వం పేరిట వస్తున్నదంతా నిజంగా కవిత్వమేనా?' అని లోచూపు గల ఏ పాఠకుడైనా అడిగితే ఏం చెప్పగలం? ఏడాది పొడుగునా ఇన్ని వేల కవితలు, వందల కవితా సంపుటులు చదువుతున్నా ఎందుకు నాలుగింట మూడు వంతులు పాఠకుల మనస్సులను కలవరపెట్టలేకపోతున్నాయి? నాలుగు నాళ్లయినా ఎందుకు నిలబడలేకపోతున్నాయి? సాధారణ ప్రజల్లో మంచి పాఠకుల్లో తక్కిన లలితకళల పట్ల లేని చులకన భావం కవిత్వం పట్లనే ఎందుకేర్పడింది? అంత తేలిగ్గా కొట్టివెయ్యలేని ఈ ప్రశ్నల సారాంశం ఏమిటంటే చాలాకాలం నుంచి కవిత్వం పేరుతో ఎంతో అకవిత్వం కూడా ప్రచురితమవుతున్నదని.

ఈ పరిస్థితికి ముచ్చటగా మూడు కారణాలు కనబడుతున్నాయి. 1. కవిత్వాన్ని ప్రచురించే కొన్ని పత్రికలు ఉన్నత ప్రమాణాలు పాటించకపోవటం. 2. గాఢమైన కవితా

విమర్శ తగినంతగా రాకపోవటం, 3. పేరు, ప్రఖ్యాతులున్న కవులు కొత్తగా రాస్తున్న వాళ్ళను అభినందించటం తప్ప సరైన తర్ఫీదు ఇవ్వకపోవటం.

ఇటువంటి సందర్భంలో అకవిత్వం నుంచి కవిత్వాన్ని, వచనం నుంచి వచన కవిత్వాన్ని వేరు చేసే మానదండమేది? ఏయే అంశాలు కవిత్వాన్ని ఉన్నతీకరిస్తాయి? అనే ప్రశ్నలకి జవాబులు వెదకాలి. కవిత్వీకరణకు 1. ప్రతిభ, 2. వ్యుత్పత్తి, 3. అభ్యాసం అనే మూడు శక్తులు అవసరమని ప్రాచీనులు చెప్పారు. కవి అయిన వాడిలో అంతర్గతంగా ఉండే సృజనశక్తే ప్రతిభ. లోక, శాస్త్ర జ్ఞానమే వ్యుత్పత్తి. నిరంతర సాధనే అభ్యాసం.

అవన్నీ 'చన్నకాలపు' సుద్దులుగా పట్టించుకోకున్నా ఇవాళ కవిత్వం రాస్తున్న వాళ్లు ప్రాథమికంగా మూడు మౌలిక విషయాలను గుర్తుంచుకోవాలి. 1. భావబలం, 2. భావనాబలం, 3. భాషా బలం.

ఒక వైయక్తిక లేదా సామాజిక ఘటనకు స్పందనగా వర్తమాన కవిత్వం ప్రారంభమవుతుంది. ఈ స్పందనకు తగినంత భావావేశబలం ఉందా అనేది మొదట పరిశీలించుకోవాలి. words worth మాటల్లో తనకు కలిగినవి powerful feelings అవునా, కాదా అన్నది వివేచించుకోవటం మంచిది.

మంచి భావాలు ప్రకటించటంతోనే ప్రాథమిక స్థాయి కవులు ఆగిపోతారు. వాటికి ఊహాబలం జోడించినపుడే కవిత్వీకరణ జరుగుతుంది. అమూర్త (abstract) విషయాల్ని మూర్త (concrete) విషయాలుగా దృశ్యీకరించటం, మూర్తాలను అమూర్తస్థితికి తీసుకెళ్లి సాధారణీకరించటం, వ్యక్తీకరణలో వక్రత, వ్యంగ్యం, ఉపమ ఉత్ప్రేక్ష రూపకాలతో భావపద చిత్రాలను రూపొందించుకోవటం మొదలైనవన్నీ భావనాశక్తితోనే సాధ్యమవుతాయి. 'మనుషుల్లో వస్తు వ్యామోహం పెరిగింది.' అనే వచనం 'మనిషి వస్తువు కింద పడి మరణించాడు' అనే వ్యక్తీకరణతో కవిత్వమవుతుంది. 'అమాయక బాలికలపై యాసిడ్ దాడులు జరుగుతున్నాయి' అనే భావం 'అందమైన గులాబీలు ఆమ్లవర్షంలో తడుస్తున్నాయి' అనే రూపకీకరణతో కవిత్వమవుతుంది.

దీనికి తోడుగా తగినంత భాషా సంపద ఉన్నప్పుడే వ్యక్తీకరణలో నిర్దిష్టత, నైపుణ్యం, వైవిధ్యం కుదురుకొంటాయి. భావానికి అనుగుణంగా భాషా ప్రయోగం కూడా మారాలి.

ఈ ప్రాథమిక విషయాలపై అవగాహన లేకుండా రాస్తే అది అకవిత్వమే అవుతుంది.

కవిత్వంలో చెప్పేది ఎంత ముఖ్యమో చెప్పేది కవిత్వం కావటమూ అంతే ముఖ్యం.

**పాపినేని శివశంకర్**

22.04.2011

## సూర్యకాంతం ▸ తనికెళ్ళ భరణి

సూర్యకాంతం తెరమీద
విరిస్తే చాలు
చుక్కలు దిక్కులు చూసేవి
సూర్యుడు బిక్కమొహం వేసేవాడు

ఏ పాత్రనైనా ఎడం చేత్తో చేసి
అవతల గిరవాటేసేది

ఎంత పెద్ద డైలాగైనా
ఊది అవతల పారేసేది

ఆవిడ అత్తావతారం ఎత్తి
తెరమీద ప్రత్యక్షమైతే చాలు
కోడళ్ళు కొయ్యబారేవాళ్ళు
అల్లుళ్ళు అడ్రస్ లేకుండా పారిపోయేవాళ్ళు

ఆవిడ నటన
పెరుగన్నంలో మాగాయిలా
పప్పన్నంలోకి చల్ల మిరపకాయలా
లంఖణం చేస్తున్న వాళ్ళకి
చేసుకున్నవాళ్ళకి ఉసిరికాయలా
దొంగ పీనుగులకి
పచ్చివెలక్కాయలా ఉండేది

ఆవిడ హీరోయిన్ల
జడ పుచ్చుకుని కొట్టేది
హీరోల చెవి మెలిపెట్టేది
కమెడియన్ల నెత్తిన మొట్టేది

విలన్లని బండ బూతులు తిట్టేది
తెరమీద భద్రకాళిలా ఉండే ఆవిడ
నిజ జీవితంలో అన్నపూర్ణ
ఎవ్వడెళ్ళినా కడుపునిండా పెట్టేది
కష్టాలొస్తే కన్నీళ్ళు తుడుస్తూ మరీ
ఆవిడంత నటి
భూగోళం అంతా వెతికినా
కనిపిస్తుందా అనిపిస్తుంది
ఆవిడ వేలెత్తి చూపించటానికి
వీల్లేనంత నటన చేసింది
ఆవిడ పేరు ఆంధ్రదేశంలో ఇంకెవళ్ళకీ
పెట్టటానికి వీల్లేకుండా చేసింది. ■

*కవితా! 18 జనవరి 2010*

## నిశ్శేషం ▸ పెన్నా శివరామకృష్ణ

తొలుత నీవు నన్ను కనుగొన్నావో?
నేను నిన్ను గమనించానో?
మనచేతుల మధ్య శాశ్వతంగా
మనసుకు మనుగడకు మధ్యనున్న సామీప్యమే!
అనామక కీటకంలా అదృశ్య తంత్రుల మీద పాకుతూ
బహుదూరపు విహంగంలా గడిచిన దారిని
చెరిపేసుకుంటూ
శూన్యాటవిలో దారి చేసుకుంటూ
నాముందునుంచే సాగిపోతూ నువ్వు
తాకీ తాకకుండా నా చరణాలను చుంబిస్తూ
బలవంతంగా లాగేసుకుంటూ
దూరదూరసైకత క్షేత్రాల్లోకి విసిరేస్తూ
మును ముందుకు సాగుతూ నువ్వు!
మూగసాక్షి తీరాన్ని నేను !
అంతరంగంలో అల్లుకున్న అడవుల్లో
నిత్యం దారి తప్పుతూ నేను
గుట్టలను చీల్చుకుంటూనో
పర్వతాలకు ప్రణమిల్లుతూనో
నిశబ్ద యాత్రలో నువ్వు
నా అంతిమ  యాత్రకు నిర్లిప్త ప్రేక్షకుడిని నేను
నా అసమర్థ అనువాద కవితవు నువ్వు
నా ప్రతిబింబపు విచిత్ర శిథిలాకృతులను చూస్తూ
ఉన్నచోటే సమూలంగా ఒరిగిపోతున్న శుష్కవృక్షాన్ని,

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=169**